ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమీష్నర్ గా పనిచేసి రెవెన్యూ శాఖకు బదిలి అయిన నవీన్ మిత్తల్‌కు శాలువాతో సత్కరించి విడ్కోలు పలుకుతూ,నూతన ఉన్నత విద్యా కమీష్నర్ బాద్యతలు చేపట్టిన వాకాటి కరుణను గవర్నమెంట్ ప్రిన్సిపాల్స్ సంఘం ఆద్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశాసి స్వాగతించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోల్కోండ మహిళ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కపిలవాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నవీన్ మిత్తల్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమీష్నర్‌గా వినూత్న సంస్కరణలతో గవర్నమెంట్ కాలేజీలలో పెను మార్పులు తీసుకు వచ్చారని,ప్రభూత్వ కలేజీలలో ఉపాద్యాయుల కోరత లేకుండా రేగ్యులర్ సిబ్బంది అరకోరగా ఉన్నప్పటికి ఎయిడెడ్ నుండి గవర్నమెంట్ కాలేజీలలో రిడిప్లాయ్డ్ స్టాఫ్గా కాంట్రాక్ట్ స్టాఫ్‌గా,గెస్ట్ స్టాఫ్ గానాలుగంచెల లేక్చరర్లను నియమించారన్నారు.ప్రతి కాలేజీ న్యాక్ విద్యా ప్రమాణాలు పేంపోదించుకుని,ర్యాంకులు పోందేందుకు దోహద పడ్డాయన్నారు. ఆయన హయాంలో కోత్త కాలేజీలు ఏర్పాటుకు దోహదపడ్డారన్నారు..

ప్రభ న్యూస్, కార్వాన్ :

Date: 25/06/2023, Edition: Hyderabad District, Page: 19
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# నవీన్ మిట్టల్‌కు సన్మానం

గోల్కొండ: కళాశాలలో అడ్మిషన్ల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ కళాశాలల పటిష్టానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నవీన్ మిట్టల్ అన్నారు. ఉన్నత విద్యాశాఖ నుంచి రెవెన్యూ శాఖకు బదిలీ అయిన నవీన్ మిఠల్‌ను ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం శనివారం సన్మానించింది. ఈ సందర్భం గా నవీన్ మిఠల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశా లల్లో ఎక్కువ మంది విద్యార్థులు పేద బడుగు వర్గాల విద్యార్థులేనన్న విషయాన్ని తాను గమనిం చానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల సంఘం అధ్యక్షుడు కపిలవాయి శ్రీనివాసరాజు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ రాజేందర్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

Date: 25/06/2023, Edition: , Page: 11
Source : https://epaper.sakshi.com/